# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 19-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 07 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### జగన్ మళ్లీ జైలుకు వెళతారని వ్యాఖ్య

వైసీపీ అధినేత జగన్ పై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తి కడప జిల్లాలో పుట్టడమే దరిద్రమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని జగన్ జైల్లో పరామర్శించడంపై ఆయన మండిపడ్డారు. వంశీ చేయని తప్పు లేదని అన్నారు. జైలు పక్షులన్నీ త్వరలోనే ఒకే చోటుకు చేరతాయని చెప్పారు. జగన్ త్వరలోనే మళ్లీ జైలుకు

### త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా

మహిళలను ప్రభావితం చేస్తున్న క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు మరో ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. అయితే, ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. .

## సైబర్ నేరాల కట్టడిలో రోల్

# మోడల్ తెలంగాణ

- రోజుకో కొత్త రూపంతో సైబర్ నేరగాళ్ల మోసాలు - గతేడాది దేశవ్యాప్తంగా రూ.22,812కోట్ల దోపిడీ- సోషల్ మీడియాలో అవాస్తవాల వ్యాప్తి- అడ్డుకట్ట వేయకపోతే ఆర్థిక వ్యవస్థకూ నష్టం
- సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి- సాగు, ఏఐలలో బ్రెజిల్‌తో ఒప్పందం, ఎంవోయూ



హైదరాబాద్, ఫిబ్రవరి 18 ): సైబర్ నేరాలు సమాజానికి ముప్పుగా పరిణమించాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఒకప్పుడు దొంగలు ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేసేవారని, ఇప్పుడు కంటికి కనిపించకుండా ల్యాప్‌టాపలు, సెల్‌ఫోన్లలోకి చొరబడి ఉన్నదంతా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,812 కోట్లు దోచుకున్నట్లుగా అంచనాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హెచ్‌ఐసీసీలో షీల్డ్–2025 పేరుతో 'బాధితులకు రక్షణ కవచంగా సైబర్ భద్రత–డిజిటల్ భవిష్యత్తు' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీవోసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫ్‌సీ)లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించిందని చెప్పారు. అయితే సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకం మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కొత్త రూపాలు సంతరించుకుంటున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పరిమితమైన విధానాలతో కేవలం ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సోషల్ మీడియా, డీప్ ఫేక్‌ను ఉపయోగించుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, జరగని నేరాలు, దాడులు జరిగినట్లు అవాస్తవాలను వ్యాప్తి చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను

# అక్రమంగా తరలిస్తోంది


- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించడానికి టెలిమెట్రీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- గంగా, యమునా తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 18 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తోందని, దీనిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. జైపూర్ లో కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించడానికి టెలిమెట్రీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులివ్వాలని కోరారు. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని కోరారు.

## ఉప ఎన్నికపై...

# ఊహాగానాలు



- హస్తం గూటిలో గుబులు
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం
- పోటీకి సై అంటున్న రేగా
- వర్గపోరుతో హస్తం పార్టీకి చేటు కలగనుందా?

4

చర్ల పిబ్రవరి 18 (నిజం న్యూస్ )2023 నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల తదుపరి పదిమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉంటేనే తమ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందనే కారణంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. కారు గుర్తుపై పోటీ చేసి గెలుపొంది ఎమ్మెల్యే అయిన తర్వాత కేవలం తమ స్వలాభాల కోసం బిఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ఆయా నియోజకవర్గాలలో ఉప ఎన్నిక నిర్వహించాలని కోరుతూ గత కొద్ది కాలం క్రితం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కోర్టు అసెంబ్లీ స్పీకర్ కు విషయం తేల్చాలని ఆదేశాలను జారీ చేసింది. కోర్టు ఆదేశాల తో పది నియోజకవర్గాలలో ఉప ఎన్నికపై ఊహాగానాలు ఊపందుకున్నాయి ...



## కేసీఆర్ హయాంలో రైతు

# రాజులా బతికాడు..

- కల్వకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్ - రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజం- కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్న మాజీ మంత్రి- స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని వ్యాఖ్య
- ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపు - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కల్వకుర్తి,ఫిబ్రవరి18, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు ఆడుతున్నారు. ఆయన సీఎం అయ్యాక సోనియా గాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది. కానీ, రుణమాఫీ 25 శాతం కూడా రాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కి, 35 పైసలు కూడా తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల ఇంటి తలుపులు ఎత్తుకెళ్లారు. రేపో మాపో పుస్తెలతాడు సైతం లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. కులగణన పేరుతో బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ తో పాటు సొంతూరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం" అని కేటీఆర్ అన్నారు.

## సుప్రీంకోర్టులో నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల

# పార్టీ ఫిరాయింపు కేసు విచారణ..





- బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంలో బీఆర్ఎస్ పిటిషన్
- పార్టీ ఫిరాయింపులను సీరియస్ గా తీసుకున్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి18 బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన 10 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్ పై విచారణ చేపట్టింది. గత విచారణ సందర్భంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి సమాధానంగా... సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ తరపు నాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం... సరైన సమయం అంటే ఈ ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసే సమయమా? అని ప్రశ్నించింది. ఇప్పటికే 10 నెలలు గడిచిపోయాయని... స్పీకర్ ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. స్పీకర్ సమయం నిర్దేశించకుంటే...

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు నడపం


- ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులు నడపాలన్న మంత్రి
- రద్దీగా ఉండే బస్‌స్టాండ్లలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి18 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి నేపథ్యంలో శివాలయాలకు భక్తులు భారీగా తరలివస్తారు. వేములవాడ, కీసర వంటి పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా తరలి వచ్చే వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు. బస్టాండ్‌ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏకసభ్య కమిషన్ కాలపరిమితి

# పొడిగింపు..



- ఎస్సీ వర్గీకరణ అంశంపై జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్- షమీమ్ అక్తర్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగించిన ప్రభుత్వం- గతంలో ఒకసారి గడువు పొడిగించిన ప్రభుత్వం

ఎస్సీ వర్గీకరణ అంశంపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

## హైడ్రా చెరువు పునరుద్ధరణ పనులు...

- హైడ్రా చెరువుల పునరుద్ధరణ పనులు
- అంబర్‌పేటలోని బతుకమ్మకుంటలో జేసీబీతో పునరుద్ధరణ పనులు
- పైపు లైన్ పగిలి నీరు ఉబికి వచ్చిందని భావించిన స్థానికులు
- పరిశీలన జరిపి, భూగర్భం నుండి నీరు వచ్చిందని ధృవీకరించిన జలమండలి

- బతుకమ్మకుంటలో ఉప్పొంగిన గంగ



హైదరాబాద్,పిబ్రవరి18, హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో గల బతుకమ్మకుంటలో హైడ్రా వర్గాలు చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించాయి. ఇక్కడ జేసీబీలతో మోకాలి లోతు వరకు తవ్వగానే నీరు ఉబికి వచ్చింది. దీంతో హైడ్రా అధికారులతో పాటు స్థానికులు ఆశ్చర్యపోయారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్నప్పుడు ఎక్కడో పైపు లైన్ పగిలి నీరు ఉబికి వచ్చిందని కొంతమంది అనుమానం వ్యక్తం చేశారు.

దీంతో, ఎక్కడైనా పైపు లైన్ పగిలిందా? అనే కోణంలో జలమండలి అధికారులు పరిశీలన జరిపారు. కానీ పునరుద్ధరణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఎక్కడా, ఎలాంటి పైపు లైన్ లేదని, భూగర్భం నుండి మాత్రమే నీరు ఉబికి వచ్చిందని నిర్ధారించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. "మోకాలి లోతుకే ఉప్పొంగిన గంగ, హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట" అంటూ హైడ్రా ట్వీట్ చేసింది.

# నేను ఎక్కడికి పోలేదు ప్రజల మధ్యలోనే ఉన్నాను

**- నాపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం**

**- మునుగోడు ఎమ్మెల్యే పిఏ దేవి రెడ్డి సతీష్ రెడ్డి**

చౌటుప్పల్,ఫిబ్రవరి 18(నిజం చెపుతాం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిఏ దేవి రెడ్డి సతీష్ రెడ్డి వాట్సాప్ ద్వారా మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను ఎక్కడికి వెళ్ళలేదు.వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. హైదరాబాదులోనే ఉన్నాను. పబ్లిక్ లైఫ్ లో ఉన్నప్పుడు ఎంత సెన్సిటివ్ గా ఉంటామో,అంత ట్రాన్సుపరెన్స్ గా ఉండాలి... రాజకీయాలలోనే ఉన్నత విలువలు కలిగిన నాయకుడిగా పేరున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దగ్గర గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నానని,నేను రాజగోపాల్ రెడ్డికి కాని నా కుటుంబానికి కానీ మచ్చ తెచ్చే పని చెయ్యలేదు చేయను కూడా... ఈమధ్య కొన్ని సోషల్ మీడియా వేదికలు బాధ్యతారాహిత్యంగా ప్రచారం చేసిన వార్తల వల్ల నేను,నా కుటుంబ సభ్యులు,నా శ్రేయోభిలాషులు పడిన మనో వేదన వివరించలేను... బ్రతికున్నప్పుడే మనిషిని చంపినట్లుగా సోషల్ మీడియా కథనాలు ఉన్నాయని,సోషల్ మీడియా వేదికలు ముందు నిజాలు తెలుసుకుని వార్తలు రాయాలని నా విజ్ఞప్తి.దీనికి రాజకీయరంగు పులమకుండా మానవత్వంతో ఆలోచించాలని ఆశిస్తున్నానన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాసే వారు విలువలతో కూడిన రాజకీయం చేస్తున్న గొప్ప మనిషి రాజగోపాల్ రెడ్డికి ఆపాదించడం ఎంతో బాధ కలిగించింది. నిస్వార్థపరుడైన రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తప్పు చేసినా క్షమించని మనస్తత్వం కలిగిన గొప్ప నాయకుడు ఆయన ఇమేజ్ దెబ్బ తీసే విధంగా తప్పుడు వార్తలు రాయడం



సబబు కాదన్నారు.నాది వ్యవసాయ కుటుంబం తల్లిదండ్రులు ఎంతో కష్టపడితే ఇక్కడ వరకు వచ్చానని,మా కుటుంబం నలుగురికి సహాయం చేసిందే తప్ప ఎవరికి అన్యాయం చేయలేదు.చేయను కూడా అన్నారు.ప్రజల దగ్గర నుండి నేను 40 కోట్లు వసూలు చేసుకుని పారిపోయానని నాపై తప్పుడు వార్తలు రాసి నా పరువుకు భంగం కలిగించేలా వ్యవహరించిన సోషల్ మీడియా వేదికలు తెలంగాణ ఆవాజ్,తెలంగాణ స్ట్రైక్ మొదలగు వాటిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని,పరువు నష్టం దావా కూడ వేయడం జరిగిందన్నారు. దయచేసి సోషల్ మీడియాలో వస్తున్న కల్పిత వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జే.ఎం.జే పాఠశాల ప్రిన్సిపల్ కు టాలెంట్ టెస్ట్ బ్రోచర్ ను అందజేసిన జనని సంస్థ సభ్యులు



ఆలేరు 18 (నిజం చెపుతాం) జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీన నిర్వహించబోయే టాలెంట్ టెస్ట్ – 2025 పరీక్షకు సంబంధించిన బ్రోచర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే. ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్.జయా భార్గవి మరియు జిల్లా పరిషత్ ఉన్నత ప్రిన్సిపాల్ లకు ఆ సంస్థ సభ్యులు మంగళవారం నాడు అందజేశారు.అనంతరం ఆ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన వారికి మొదటి బహుమతిగా రూ.3016/- అందించబోతున్నామని,కావున వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతని చాటుకొని ఈ ప్రైజ్ మనీనీ అందుకోవాలని అలాగే ఈ కార్యక్రమనికి విద్యార్థులను పంపి విజయవంతం చేయలని పాఠశాల నిర్వాహకులను కోరారు.ముందుగా ఫిబ్రవరి 22వ తారీఖున నిర్వహించవలసిన ఈ టాలెంట్ టెస్ట్ ను కొన్ని అనివార్య కారణాల వలన 25వ తారీకు మంగళవారం కు మార్చడం జరిగిందనీ ఇట్టి విషయాన్ని పాఠశాల నిర్వహకులు గమనించ వలసిందిగా కోరారు.ఈ టాలెంట్ టెస్ట్ ను వీ.ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైదం భాస్కర్ ఫౌండర్ మరియు చైర్మన్,కుంతావత్ కమలాకర్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్,పేరపు ఆనంద్ అధ్యక్షులు,జూకంటి సిద్దులు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శాయిగూడెం లో ఘనంగా మాజీ సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు




ఆలేరు ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం) భారత రాష్ట్ర సమితి అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సి.ఎం పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అనంతరం పేదలకు పండ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చుపల్లి గంగాధర్ రావు



నకిరేకల్ జనవరి 18( నిజం చెప్తాం )నకిరేకల్ మండలం మంగళపల్లితన సోంతగ్రామంలో మాదిగ సోదరులందరుకలిసి సంయుక్తంగా నూతనంగా నిర్మించుకున్న యల్లమ్మ తల్లి గుడిలో పెద్దమేతరి కందికంటి వెంకన్న ఆద్వర్యంలో కుల పెద్దలు, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గోన్న %దీ+=% అనంతరం పండుగ కార్యక్రమానికి విచ్చేసిన %దీ+=% ని మరియు పార్టీ నాయకులందరిని శాలువాలతో సన్మానించిన కుల పెద్దలు ఈకార్యక్రమంలో %ఖుఎం% డైరెక్టర్ గొడ్డేటి సైదులు మార్కెట్ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్య , గ్రామ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్ , మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను ,వార్డు సభ్యులు పోలగోని రాములు ,పెరుమాళ్ళ నాగయ్య ,కట్టా ధన్ రాజ్ మాజీ స్కూల్ చైర్మన్స్ కొయగూర అనీలరమేష్,గునగంటి సురేష్ , సీనియర్ నాయకులు బచ్చుపల్లి మునేందర్గ గాదరి లక్ష్మయ్యకందికంటి జానయ్య గుండాల సోమయ్య చింతల వీరయ్య,కందికంటి మారయ్య,కందికంటి లింగయ్య నకిరేకంటి అంజయ్య కందికంటి రమేష్ కందికంటి వెంకన్న,కొయగూర రమేష్, కొప్పుల వెంకన్న గారు,కంచర్ల ఈశ్వరచారి, గాదరి రాఘవులు,మర్రి రామానర్సు కందికంటి యల్లయ్య ,తుమ్మల నాగేష్ ,చింతపల్లి రాజు,వల్కి సైదులు,వల్కి వెంకన్న ,తుమ్మల క్రిష్ణ గ్రామ పార్టీ నాయకులు మరియు యువత పాల్గోన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్



నకిరేకల్ జనవరి 18( నిజం చెప్తాం )ఈ రోజు నియోజకవర్గ కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన వెంట్రపగడ అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ వారితో పాటు నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, వంటేపాక అంబేద్కర్, మేడివెంకన్న,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి,పందిరి సతీష్,చెనగొని రాజశేఖర్ గౌడ్, వంటేపాక నక్షత్,నల్లగొండ మహేష్, వంటేపాక విక్రమ్, వంటేపాక విష్ణు, వంటేపాక లక్ష్మయ్య, చింతయ్య,సైదులు,యాదయ్య, వంటేపాక వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిఎంజిఈఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో బరిగే శ్రీనివాస్ కు సన్మానం

ఆలేరు ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక టీఎన్జీవో భవనంలో మంగళవారం నాడు తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.అలాగే ముదిరాజ్ లను బీసీ.ఏ లోకి మార్చాలని బండారి ప్రసాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆ యొక్క క్యాలెండరు ను ఆవిష్కరించి తమ సమస్యలను సీఎంకు తెలియజేసినందుకు గాను కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ను ముదిరాజ్ సంఘం సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆలేరు కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ విభాగ అధ్యక్షులు బరిగె శ్రీనివాస్ ముదిరాజ్ ను కూడా ఘనంగా సన్మానించారు.ఈ



సన్మాన కార్యక్రమంలో మంద సోమరాజ్,పూల నాగయ్య,పొన్నం బాలయ్య,కాసుల భాస్కర్,చాగంటి కృష్ణ,కొండల్,యాట శివ,యాట రమేష్,అంకర్ల యాదగిరి మరియు ముదిరాజ్ బాంధవులు పాల్గొన్నారు.

## అన్యమత ప్రచారం మధ్య మాంసాలను నిషేధించాలంటూ

**- విశ్వహిందూ పరిషత్ నారాయణపురం మండల కమిటీ తాసిల్దార్ కు వినతి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి18, (నిజం చెపుతాం):సంస్థ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయం చుట్టుపక్కల మద్యం మాంసాలను నిషేధించాలంటూ విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులు ఐతరాజు స్వామి మాట్లాడుతూ గత కొంతకాలంగా హిందువుల పర్వదినం సందర్భంగా హిందువులను అగౌరపరుస్తూ హిందువుల పండుగ రోజుల్లో ఇతర మతస్తుల ఆచారాలు పాటించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందువులని అవమానిస్తున్నారు.శివరాత్రి నాడు హిందువులు పరమ పవిత్రంగా భావించే ఉపవాస దీక్షను భగ్నం చేస్తూ రాచకొండలోని శివాలయం పరిధిలో ఇతర మతస్తుల మందిరాలకు వెళ్లే విధంగా హిందువులను ప్రలోభాలకు గురిచేస్తూ శివరాత్రి యొక్క ప్రాముఖ్యతను విఘాతం కలగజేస్తున్నారు.హిందువులు తమ పర్వదినం తో పాటు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని భక్తులకు సదుపాయాలు కలగజేయాలని విహెచ్పి బృందం తాసిల్దార్ కు పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకారదర్శి గరిషే శేఖర్,మండల కార్యదర్శి పట్నం బాలకృష్ణగౌడ్,మండల ఉపాధ్యక్షులు రాచమల్ల ముత్యాలు,సురివి రవిగౌడ్, పాల్గొన్నారు

## ఘనంగా ఐఎన్టియుసి జాతియ అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు

సంస్థాన్ నారాయణ పురం,ఫిబ్రవరి18,(నిజం చెపుతాం): ఐఎన్టియుసి జాతియ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి,సిడబ్ల్యూసి మెంబర్,మాజీ ఎంపీ,మాజీ లేబర్ మినిస్టర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జన్మదిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం ఐఎన్టియుసి మండల కమిటీ అధ్యక్షులు దౌల గణేష్ ,నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలం సీనియర్ నాయకులు మునగల రమణారెడ్డి,అధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రజలకు పండ్లు వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్,రాజీవ్‌గాంధీ భవననిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పులమోని శంకర్,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,అంతటి స్వామి,సిరిపంగి



గోపాల్,సిరిపంగి దశరథ,బానోత్ కిషన్ నాయక్,కురువతి శ్రవణ్,ప్రజల తదితరులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు

చౌటుప్పల్,ఫిబ్రవరి 18(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూర్యాపేట జిల్లాలోని పెద్దగట్టు జాతరకు వెళ్తున్న సందర్భంగా చౌటుప్పల్ బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకులోజు రాఘవ కల్వకుంట్ల కవితను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తోర్పునూరు నరసింహగౌడ్,మహమ్మద్ ఫరాన్,ఇమ్మడి ఈశ్వర్,సిలివేరు విజయ్ కుమార్,పన్నాల శశిధర్ రెడ్డి,గంగాదేవి శివ, ఊదారి రాకేష్,కోడూరి



చరణ్,ఇమ్రాన్,శ్యామల చింటూ తదితర విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ జనవరి 18 ( నిజం చెప్తాం ) జూబ్లీహిల్స్ లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు అలాగే. నియెజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి వివరించడం జరిగిందనీ,ఇందుకు గాను ముఖ్యమంత్రి సానూకులంగా స్పందించడం జరిగిందిని తెలిపారు..

## క్యాలెండర్ ఆవిష్కరణ



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి18,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చెల్లూరు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,మంజునాథ పౌల్ట్రీ ఫారం అధినేత నల్లబోలు భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ట్రినిటీ హైస్కూల్ ప్రైమరీ సెక్షన్ స్పోర్ట్స్ మీట్-2025



చౌటుప్పల్,ఫిబ్రవరి 18(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హై స్కూల్ వారు ప్రైమరీ సెక్షన్ స్పోర్ట్స్ మీట్-2025 మంగళవారం స్థానిక వివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి వేడుకలను ప్రారంభోత్సవం చేశారు.ఆయన చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నపిల్లలు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.మరియు ఆట పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చదువే కాకుండా ఆటపాటలలో ముందంజ ఉండాలని అన్నారు. అలాగే వివిధ ఆటల ఆడితే చక్కని శరీర ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు మరియు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,గాంధీ గ్లోబల్ కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,గాంధీ గ్లోబల్ చౌటుప్పల్ శాఖ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్యారాజు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రిసెప్షన్ కు హాజరైన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు శ్రీరాములు గారి కుమారుడి రిసెప్షన్ కు మంగళవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మిత్రుడి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.పెళ్లి, రిసెప్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు,రిసెప్షన్కు హాజరైన తనతో పాటు పదో తరగతి చదువుకున్న మిత్రులతో ఆయన కాసేపు గడిపారు.అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించి బంధుమిత్రులతో కలిసి అయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)2 కోట్ల రూపాయలతో శిక్షణ కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ సహకారం అందించనున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.ఈ శిక్షణ కేంద్రం మంజూరి కోసం కృషిచేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురావి కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువత స్వయం ఉపాధిలో స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ఈ నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిస్థాయిలో సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ కేంద్రంలో అందించే ప్రత్యేక శిక్షణతో యువకులకు వివిధ సంస్థలలో ఉపాధి కల్పన లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ శిక్షణ కేంద్రం వనపర్తి లో ఏర్పాటు అయ్యేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ కి, జిల్లా మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కి, ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జ్ఞాన జ్యోతి కార్యక్రమ శిక్షణా తరగతులు





నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 18 తూర్పుగోదావరిజిల్లా,బిక్కవోలుమండలం:-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞాన జ్యోతి అనే కార్యక్రమలో ఆరురోజుల శిక్షణాతరగతులు 18-02-25(మంగళవారం)నుండి24-02-25 (సోమవారం)వరకు బిక్కవోలు మండలంలో ఊలపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు బిక్కవోలు జడ్పీహెచ్ఎస్ స్కూల్లలో నిర్వహించబడుతున్నది దీనికి అంగన్ వాడి కార్యకర్తలు 63మందికి శిక్షణ ఇస్తున్నారు. ఈకార్యక్రమని బిక్కవోలుమండల ఎండిఓ శ్రీనివాస్,తాసిల్దార్ కృష్ణ ప్రారంభించారు ఈ ప్రోగ్రాంని రన్ చేయడానికి వేదిక సమన్వయకర్తలుగా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు సిహెచ్ వివి సత్యనారాయణ, మరియు కే పూర్ణచంద్రరావులు కోర్స్ సమన్వయకర్తలుగా హై స్కూల్ జి హెచ్ ఎమ్స్ కే అమ్మిరెడ్డి,పి ప్రభాకర్ రావులు నియమించబడ్డారని మండల విద్యాధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు,కష్టర్ రిసోర్సెస్ సభ్యులు, ట్రైనింగ్ క్లాసులు ఇవ్వడానికి రిసోర్స్ సభ్యులు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# నాపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం

**- దేవి రెడ్డి సతీష్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి18,(నిజం చెపుతాం):దేవి రెడ్డి సతీష్ రెడ్డి పై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం ఈ వార్తలను ఖండిస్తున్నా నేను ఎక్కడికి వెళ్ళలేదు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు హైదరాబాదులోనే ఉన్నాను.పబ్లిక్ లైఫ్ లో ఉన్నప్పుడు ఎంత సెన్సిటివ్ గా ఉంటామో,అంత ట్రాన్స్పరెన్స్ గా ఉండాలి రాజకీయాలలోనే ఉన్నత విలువలు కలిగిన నాయకుడిగా పేరున్న రాజగోపాల్ రెడ్డి దగ్గర గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న నేను రాజగోపాల్ రెడ్డి కి కాని నా కుటుంబానికి కానీ మచ్చ తెచ్చే పని చెయ్యలేదు చేయను.కొన్ని సోషల్ మీడియా వేదికలు బాధ్యతారాహిత్యంగా ప్రచారం చేసిన వార్తల వల్ల నేను నా కుటుంబ సభ్యులు నా శ్రేయోభిలాషులు పడిన మనో వేదన వివరించలేను.బ్రతికున్నప్పుడే మనిషిని చంపినట్లుగా





ఉంది.సోషల్ మీడియా వేదుకలు ముందు ముందు నిజాలు తెలుసుకుని వార్తలు రాయాలని నా విజ్ఞప్తి.దీనికి రాజకీయరంగు పులమకుండా మానవత్వంతో ఆలోచించాలని ఆశిస్తున్నా.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాసే వారు విలువలతో కూడిన రాజకీయం చేస్తున్న గొప్ప మనిషి రాజగోపాల్ రెడ్డి కి ఆపాదించడం ఎంతో బాధ కలిగించింది.నిస్వార్థపరుడైన రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తప్పు చేసినా క్షమించని మనస్తత్వం కలిగిన గొప్ప నాయకుడు ఆయన ఇమేజ్ దెబ్బ తీసే విధంగా తప్పుడు వార్తలు రాయడం సబబు కాదు.నాది వ్యవసాయ కుటుంబం తల్లిదండ్రులు ఎంతో కష్టపడితే ఇక్కడ వరకు వచ్చాను మా కుటుంబం నలుగురికి సహాయం చేసింది తప్ప ఎవరికి అన్యాయం చేయలేదు చేయను కూడా నాపై తప్పుడు వార్తలురాసి నా పరువుకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలియజేశారు.

# వేసిన పంటలు ఎండి పోవడంతో పంటలు జీవాల పాలు

**- శ్రీశ్రీ అంధోల్ మైసమ్మ జలసాధన సమితి**

చౌటుప్పల్,ఫిబ్రవరి 18(నిజం చెపుతాం) చౌటుప్పల్ మండల పరిధిలోని దామెర గ్రామ శివారులోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి బోయిన ముత్యాలు యాదవ్ అధ్యక్షతన ఫంక్షన్ హాల్ లో పరిసర గ్రామ ప్రాంతాల రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంచారు.ఈ సమావేశానికి గ్రామ ప్రజలురైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులు గ్రామాల్లో వేసిన వరి పంట ఎండలకు ఎండిపోతున్నదని,ఈ మధ్య చాలా బోర్లు వేసాము కానీ చుక్క నీరు కూడా రావడం లేదు అని కన్నీరు పెట్టారు.వేసిన పంట జీవాలకు మేపుతున్నము అని వాపోయారు.గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఒక్క తాటిపైకి వచ్చారు.గ్రామలలో తక్షణమే కమిటీ వేసుకొని తదుపరి జరగబోయే కార్యక్రమానికి సిద్ధంగా ఉంటామని అన్నారు.ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఒప్పించి సాగు నీళ్ళని సాధించాల న్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మన్నె నరసింహారెడ్డి,మల్లేపల్లి పర్మొఖ్ రెడ్డి,మన్నె చిత్ర సేనా రెడ్డి,దోనోరు జైపాల్ రెడ్డి,చేకూరి ఇద్దయ్య,గట్టు వెంకటేశ్,గుండేబోయిన సత్యనారాయణ,జాల నరసింహ,నారెడ్డి అంజిరెడ్డి,మదిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,మరియు సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,కొంతం అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ గోపి సుధాకర్,మెట్టు సుదర్శన్ రెడ్డి,మరగోని అశోక్ గౌడ్ మరియు గ్రామ రైతులు,ప్రతినిదులు పాల్గొన్నారు.



# చక్రపతి శివాజీ శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి

**- డీజే సంస్కృతి మానుకోండి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)మంగళవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో చక్రపతి శివాజీ శోభాయాత్ర నిర్వహణపై హిందూ వాహిని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం విరాజిల్లుతున్నదని, ఒక మతాన్ని ఇంకో మతం వారిని పరస్పరం ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి మన వనపర్తి జిల్లాలో ఉన్నదని, అన్ని మతాల సారం ఒక్కటేనని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు.చక్రప్రతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను జిల్లా ప్రజలంత శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని అందుకు ప్రజలంతా పోలీసువారికి





పూర్తి సహకారం అందించాలని తెలిపారు.ఊరేగింపులో భాగంగా,సాంప్రదాయ,జానపద నృత్య ప్రదర్శనలు జరుపుకోవచ్చునన్నారు. సన్నాహక కార్యక్రమాలు సంస్కృతీ సాంప్రదాయ బద్దంగా ఉండాలని ఎవ్వరి మనోభావాలకు వ్యతిరేకంగా ఇబ్బంది కలిగేవిధంగా ప్రవర్తించకూడదని సూచించారు. ధ్వని కాలుష్యాన్ని పెంచే అనారోగ్య కారకమైన డిజే సౌండ్ సిస్టమ్స్ ను ఉపయోగించకూడదని ఎస్పీ తెలిపారు.శోభ యాత్ర సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి జిల్లాహిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు, అరుణ్ కుమార్ గౌడ్, వనపర్తి జిల్లాలోని కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేర్, శ్రీరంగాపూర్ హిందూ వాహిని మండల అధ్యక్షులు హిందు వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్.సునీత**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో సమావేశ మందిరంలో మార్చి 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజనీతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమవుతున్న కేసుల విషయంలో, రాష్ట్రంలో వనపర్తి జిల్లా స్థానం రాను రాను మెరుగుపడుతోందన్నారు. గత డిసెంబర్ 15 వ తేదీన నిర్వహించిన లోక్ అదాలత్ లో వనపర్తి జిల్లా కోర్టు అత్యధిక కేసులను పరిష్కారం చేసి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. మార్చి 8వ తేదీన జరగబోయే లోక్ అదాలత్ లో మరిన్ని కేసుల పరిష్కారం



ద్వారా వనపర్తి జిల్లా కోర్టు మరింత మెరుగైన స్థానాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించాలి

**- సతీష్ యాదవ్ బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం)నేడు ఉమ్మడి మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్, ఆధ్వర్యంలో సూర్యారావు అధ్యక్షతన జరుగుతున్న, రౌండ్ టేబుల్ సమావేశానికి అతిథిగా హాజరై ప్రసంగించిన ఉమ్మడి జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి ఓట్లతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు బీ.సీల పేరుతో మోసం చేస్తున్నారని బీసీల నిజమైన శాతాన్ని నిర్భయంగా ప్రకటించి చట్టసభలలో మాకు రావాల్సిన శాతాన్ని మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాకు రావాల్సిన సీట్లలో మీరు కూర్చున్నారు కనుక రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తిస్థాయిలో మా సీట్లు మాకు ఇచ్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, లేనియెడల బాధ్యులను బీసీలు వెంటపడి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులు శ్రీనివాస సాగర్, కొత్తగొల్ల శంకర్, లోక్సత్తా జిల్లా అధ్యక్షులు సూగూరు రాజ్ కుమార్, బొడ్డుపల్లి సతీష్, పుట్టపాక బాలు, పాషా, శివకుమార్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉప ఎన్నికపై ఊహాగానాలు..




- హస్తం గూటిలో గుబులు
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం
- పోటీకి సై అంటున్న రేగా
- వర్గపోరుతో హస్తం పార్టీకి చేటు కలగనుందా?

మొదటి పేజీ తరువాయి...

చర్ల ఫిబ్రవరి 18 (నిజం న్యూస్ ) 2023 నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల తదుపరి పదిమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉంటేనే తమ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందనే కారణంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. కారు గుర్తుపై పోటీ చేసి గెలుపొంది ఎమ్మెల్యే అయిన తర్వాత కేవలం తమ స్వలాభాల కోసం బిఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ఆయా నియోజకవర్గాలలో ఉప ఎన్నిక నిర్వహించాలని కోరుతూ గత కొద్ది కాలం క్రితం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కోర్టు అసెంబ్లీ స్పీకర్ కు విషయం తేల్చాలని ఆదేశాలను జారీ చేసింది. కోర్టు ఆదేశాల తో పది నియోజకవర్గాలలో ఉప ఎన్నికపై ఊహాగానాలు ఊపందుకున్నాయి ఉప ఎన్నిక జరిగితే ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారు గెలుస్తారా లేదా అనే సందేహాలతో పాటు వీరంతా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన నేపథ్యంలో గులాబీ పార్టీకి అభ్యర్థులుగా ఎవరిని నిలబెడతా రోననే సందేహాలు సందేహాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

## ఉప ఎన్నికపై ఉత్కంఠ...

భద్రాచలం నియోజకవర్గం ఒకవేళ ఉప ఎన్నిక జరిగితే ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారో అనే ఉత్కంఠ నెలకొంది గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న తెల్లం పొదెంలు ఇద్దరూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉండడంతో అధిష్టానం ఎవర్ని నిలబెడుతుందో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆది నుండి అధిష్టానానికి విధేయుడుగా ఉంటూ భద్రాచలం నియోజకవర్గం లో బలమైన కేడర్ ఉన్న పొదెం వీరయ్యకే ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఇవ్వాలని ఆయన అనుచరులు కోరుతున్నట్లుగా తెలుస్తోంది. తెల్లం వెంకట్రావు బాటలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి వలస వచ్చిన నేతలు. పొదెం కు సహకరిస్తారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు వల్ల క్రాస్ ఓటింగ్ జరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నా అవి అర్హులకు చేరకుండా కాంగ్రెస్ నాయకులు పైరవీలు చేసి పక్కదారి పట్టిస్తుండడంతో ఆ పార్టీ పై రగులుతున్న అసంతృప్తి జ్వాలలు ఉప ఎన్నికపై ప్రభావం చూపుతాయనే చూపుతాయని అది ఉప ఎన్నిక వస్తే బిఆర్ఎస్ పార్టీకి కలిసి వస్తుందని సర్వత్రా ప్రజలు చర్చించుకుంటున్నారు.

### కాంగ్రెస్ లో తెల్లం వర్సెస్ పొదెం ?

భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఉప ఎన్నికపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి తెల్లం వెంకట్రావు. కాంగ్రెస్ పార్టీ నుండి పొదెం వీరయ్య పోటీపడ్డారు. స్వల్ప మెజార్టీతో పొదెం వీరయ్య పై గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు గులాబీ గుటిని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఉప ఎన్నిక వస్తే పోటీలో ఇద్దరూ ఉంటారనే చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తే అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తుందో వేచి చూడాలని మరి కొందరు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు ముఖ్య నాయకులు రేసులో ఉంటారా లేక తెల్లం కోసం పొదెం త్యాగం చేస్తారా అనేది వేచి చూడాల్సిందేనని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది.

### భద్రాచలంలో పోటీకి సై అంటున్న రేగా ?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కేవలం భద్రాచలం నియోజకవర్గం లోనే గెలవడంతో ఉప ఎన్నిక జరిగితే గతంలోలాగే భద్రాద్రి గడ్డ పై మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ నాయకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పోటీలో ఉంటారనే ప్రచారం సాగుతోంది. రేగా కూడా పోటీకి సై. అంటున్నట్లుగా వినికిడి. సాక్షాత్తు జిల్లా అధ్యక్షుడు పోటీలో ఉంటే కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి గెలుపుకు బాటలు వేస్తారని గులాబీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల ఫలాలు కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే అందుతుండడంతో మిగతా ప్రజల అసంతృప్తి బిఆర్ఎస్ కు బలమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆద మరచిన పెదపూడి పంచాయతీ...??

### - చిన కాలువల్లో మురుగుతున్న పారిశుద్ధ్యం...!!



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలంలో పారిశుధ్యం తాండవిస్తుంది. పేరుకు పోయిన చెత్తతో కాలువలు దర్శనం ఇస్తున్నా, అటు స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఇటు అధికారులకు కానరాక పోవడం గమనార్హం. పెదపూడి పంచాయతీ సిబ్బందికి పలువురు ప్రజలు విన్నవించినా.. స్థానిక నేతలకు ఊడిగం చేయడం తప్ప ప్రజా సమస్యలను "నీళ్లు నమలుతా గాలికి వదిలేస్తున్నారనే" విమర్శలు స్థానికంగా గ్రామంలోవినిపిస్తున్నాయి. తప్పట్లతో తాలాలు కాకుండా మురికి కూపాల విషయంలో పంచాయతీ సిబ్బందిని ఈఓపిఆర్ఆర్డి మేలుకోలిపి ఫోటోలకు ఫోజులు కాకుండా, మురుగుతున్న పారిశుధ్యం విషయంలో చర్యలు గైకొని, మురుగు నీటి విషయంలో చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆసిస్తున్నారు.

## పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్స్ నియమించిన ఏపి ప్రభుత్వం

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):ఆంధ్రప్రదేశ్ లోని పలు యూని వర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు. యునివర్సిటీలలో నూతనంగా నియమించిన వీసీలు వీరే..రాయలసీమ వర్సిటీ - వెంకట బసవరావు..అనంతపురం జేఎన్టీయూ - హెచ్.సుదర్శనరావు..తిరుమల పద్మావతి మహిళా వర్సిటీ - వి.ఉమ.. మచిలీపట్నం కృష్ణా వర్సిటీ - కె. రాంజీ ఆదికవి నన్నయ వర్సిటీ రాజమండ్రి - ప్రసన్న శ్రీ..విక్రమ సింహపురి వర్సిటీ నెల్లూరు- అల్లం శ్రీనివాసరావు..యోగి వేమన వర్సిటీ కడప - ఫణితి ప్రకాష్ బాబు..జెఎన్టీయు కాకినాడ - సిఎస్ఆర్ కే ప్రసాద్...ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం - జిపి.రాజశేఖర్ లను నియమించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కాకినాడ, ఫిబ్రవరి 18 (నిజం ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అదనపు కమిషనర్ గారికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలని, ఫిబ్రవరి 17వ తేదీ న కమిషనర్ లకు వినతిపత్రం అందచేయాలని, ఫిబ్రవరి 19వ తేదీన స్థానిక ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేస్తామని, కాకినాడలో ఉన్న మస్తర్ల కార్యాలయం వద్ద నిరసన ఆందోళన నిర్వహిస్తామని, ఫిబ్రవరి 14వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంది జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సనదిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 వరకు దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని, మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కుఅప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 15 సంవత్సరాల స్కూల్స్ స్వీపర్ల వేతనాల పెంచలేదని, సత్వరమే వీరి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన, రిటైర్మెంట్ అయినవారిస్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని ,తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొబ్బిలి ఈశ్వర రావు, బంగారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 మూడో రోజు మ్యాచ్ లు విజేతల వివరాలు

కాకినాడ, ఫిబ్రవరి 18 (నిజం ప్రతినిధి):కాకినాడ పట్టణం జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025, వివిధ రాష్ట్రాల మహిళలు, పురుషుల జట్లు మొత్తం 09మ్యాచ్ లు జరిగాయి. సోమవారం జరిగిన మ్యాచ్లకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ సెక్రెటరీ%+%.భానుమూర్తి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఓడిస్సా సెక్రెటరెట్ - హార్యాన సెక్రెటరెట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఓడిస్సా సెక్రెటరెట్ 8-0తేడాతో హార్యాన సెక్రెటరెట్ పై విజయం సాధించింది.ఉత్తరాఖాండ్ సెక్రెటరెట్ - డీల్లీ సెక్రెటరెట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తరాఖాండ్ సెక్రెటరెట్ 4-0 తేడాతో డీల్లీ సెక్రెటరెట్ పై విజయం సాధించింది.బిహార్ సెక్రెటరెట్ - తెలంగాణ సెక్రెటరెట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో బిహార్ సెక్రెటరెట్ 15-0 తేడాతో తెలంగాణ సెక్రెటరెట్ జట్టు పైన విజయం సాధించింది.సెంట్రల్ సెక్రటరెట్ - చతిస్గడ్ సెక్రటరెట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో సెంట్రల్ సెక్రటరెట్ 7-0 తేడాతో చతిస్గడ్ సెక్రటరెట్ జట్టు పైన విజయం సాధించింది.రాజస్థాన్ సెక్రటరెట్ - మధ్యప్రదేశ్ సెక్రటరట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో రాజస్థాన్ 2-0 తేడాతో మధ్యప్రదేశ్ జట్టుమీద విజయం సాధించింది. కేరళ సెక్రటరెట్ - ఆంధ్రప్రదేశ్ సెక్రటరెట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆంధ్రప్రదేశ్ 11-0 తేడాతో కేరళ జట్టుపై విజయం సాధించింది.ఆర్ఎస్బీ చెన్నై - ఆర్ఎస్బీ బెంగళూరు పురుషుల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ చెన్నై 6-0 తేడాతో ఆర్ఎస్బీ బెంగళూరుపై విజయం సాధించింది.ఆర్ఎస్బీ అహ్మదాబాద్ - ఆర్ఎస్బీ ఇండోర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఇరుజట్లు 2-2 గోల్స్ నమోదు చేయడంతో మ్యాచ్ డ్రా అయింది. ఆర్ఎస్బీ హైదరాబాద్ -ఆర్ఎస్బీ ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ హైదరాబాద్ జట్టు 6-0 తేడాతో ఆర్ఎస్బీ ఉత్తరాఖండ్ పై విజయం సాధించింది.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి రాజశేఖర్..

**-పట్టభద్రులంతా రాజశేఖర్ కు మద్దతుగా నిలవాలి..**

**- రమణయ్య పేటలో విస్తృత ప్రచారం చేపట్టిన "పిల్లి" దంపతులు**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 18: -పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటు తో మద్దతుగా నిలిచి గెలిపించాలని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.రమణయ్య పేటలోని గైగోలు పాడు, మురళీధర్ కాలని, బాపన్న దొర కాలని, దండుపుంత, ఏపీ ఐ ఐ సి కాలనీ, ఎఫ్ సి ఐ కాలని, ఏపీఎస్పీ,ఈశ్వర్ నగర్, రాయుడుపాలెం తదితర ప్రాంతాలలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ సౌత్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ సీతం రాజ్ సుధాకర్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్,నియోజవర్గ అబ్జర్వర్ కుడుపూడి



సత్తిబాబు,టిడిపి శ్రేణులతోపట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజశేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి



సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

# అనంతపురంలో చెట్టుకు ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థి సూసైడ్



నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 19 అనంతపురంలోని ఎస్సార్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు కళాశాల సమీపంలోని దానిమ్మ తోటలో ఓ చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు పట్టణ తలన చేరుకొని విచలన చేపట్టారు. మృతుడు ధర్మవరం మండలం మల్కాపురం గ్రామం కు చెందిన శ్రీకాంత్ గా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది

# పీఎం సూర్య గర్ పథకం పై అవగాహన అవగాహన కల్పించాలి..

**- జిల్లా కలెక్టర్ షాన్మోహన్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 18:జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పీఎం సూర్య ఘర్ ప్యానల్ ఏర్పాటు పురోగతి, పీఎం కుసుమ్ యోజన కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములు గుర్తింపు వంటి ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఏపీఈపీడీసీఎల్, రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పీఎం సూర్య ఘర్ పథకం కింద 671 మంది తమ గృహాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సహజ సిద్దంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం, ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీపై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సోలార్ ప్యానల్ తమ గృహాలపై ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు.




అదేవిధంగా వ్యవసాయంలో సౌర శక్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్ యోజన్) పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై సౌర పంపులు, పునరుత్పాదక ఇంధన ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి జిల్లాలో అనువైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాలో పోలవరం లెఫ్ట్ కెనాల్



ఆనుకుని ఖాళీగా ఉన్న ప్రదేశాలను సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు సూచించారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, పోలవరం ఎస్ఈ బి.ఏసుబాబు, డీఆర్డీఏ ఇన్చార్జి పీడీ ఎ.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ జగ్గంపేట, పెద్దాపురం ఈఈలు బి. వీరభద్రరావు, ప్రభాకర్, ఇతర రెవెన్యూ, సర్వే అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటా:- ఎమ్మెల్యే డా- పీవీ పార్థసారధి




ఆదోని ఫిబ్రవరి 18 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆదోని అసెంబ్లీకి సంబంధించిన బీజేపీ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ లోని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ,ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని దిశానిర్దేశం చేసారు. ప్రతి బీజేపీ కార్యకర్త నిజాయితీ, నిబద్ధత తో ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు తెలుసుకుని ప్రజలకు మంచి సేవలందించి,ఒక మంచి ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకుని మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి బాధ్యతలు తెచ్చుకోవాలని కోరారు. బీజేపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కేంద్రము నుండి నేరుగా క్రింది స్థాయికి చేరుతున్న పథకాలను ప్రజలకు చెప్పాలని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని తెలియజేశారు.

# జిల్లాలోని పాఠశాలల్లో ప్రాథమిక, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతి పత్రం అందజేసిన డాక్టర్. వివేక్.**

**- మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, డాక్టర్ వివేక్ ని శాలువాతో సత్కరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, (నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా చాలా పాఠశాలల్లో మౌలిక వసతుల దుస్థితిని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ దృష్టికి తీసుకువస్తూ వారికి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులు , అధ్యాపకుల సంక్షేమానికి అంకితమైన ట్రస్ట్‌గా, మేము వ్యక్తిగతంగా అనేక పాఠశాలలను సందర్శించాము. వాటిలో సరైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని గుర్తించాము.ఈ లోపాల కారణంగా విద్యార్థులు అధ్యాపకులు ఇద్దరూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఇవి విద్య నాణ్యత పిల్లల మొత్తం శ్రేయస్సుపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి. పరిస్థితి ఆవశ్యకతను అర్థం చేసుకుని, మా ట్రస్ట్ మా సామర్థ్యంలో సాధ్యమైన అన్ని సహాయాన్ని అందించింది. అయినప్పటికీ, దీర్ఘకాలిక స్థిరమైన మెరుగుదలలను నిర్ధారించడానికి సరైన ప్రభుత్వ జోక్యం అవసరం.మేము, వీటి కోసం వనరులను కేటాయించమని అభ్యర్థిస్తున్నాము.మౌలిక సదుపాయాల అభివృద్ధి – తరగతి గదుల నిర్మాణం, నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు సురక్షితమైన తాగునీటి సదుపాయం.విద్యుత్ డిజిటల్ సౌకర్యాలునిరంతర విద్యుత్ సరఫరా, ప్రాథమిక డిజిటల్ అభ్యాస సాధనాల ఏర్పాటు.ఫర్నిచర్ , లెర్నింగ్ మెటీరియల్స్ – డెస్కులు, బెంచీలు, బ్లాక్‌బోర్డ్‌లు ఇతర అవసరమైనసామాగ్రి.పారిశుధ్యం , పరిశుభ్రత సరైన టాయిలెట్ సౌకర్యాలు పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా బాలికలకు.ఈ విషయంలో మీ జోక్యం విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో మహబూబాబాద్ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడంలో గణనీయమైన మార్పును కలిగిస్తుంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,లంబాడీ స్టూడెంట్





ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్, కిసాన్ పరివార్ సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, డోర్నకల్ మండల కోఆర్డినేటర్ రామ్మూర్తి నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు





హన్మకొండ టౌన్ రిపోర్టర్ – తేది 18.2.25 (నిజం చెపుతం) ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వము ఉచితముగా కంటి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ , ఏమైనా దృష్టి లోపం ఉన్న పిల్లలకు అవసరమైన కంటి మందులు ,కళ్లద్దాలు పంపిన చేస్తామని ,ఇట్టి ఉచిత చికిత్సలు వరంగల్ ప్రాంతీయ కంటి ఆసుపత్రినందు నిర్వహిస్తున్నమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య గారు తెలిపారుఈ కార్యక్రమము లో భాగముగా ప్రతి రోజు 300 మంది విద్యార్థులను పరిక్షిస్తమని ,ఇంకా ఈ కార్యక్రమము ఎనిమిది రోజుల పాటు జరుగుతుందని తెలిపారు విద్యార్థులను స్కూల్ నుండి ఆసుపత్రికి,ఆసుపత్రి నుండి నుండి స్కూల్ కు తరలించాడనికి రోజు మూడు 102 సేవలను వినియోగిస్తున్నానమని తెలిపారుఇట్టి కార్యక్రమములో నోడల్ అధికారి మహేందర్, డిప్యూటి డి యం హెచ్ ఓ విద్య సాగర్,కంటి ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల గారు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య

**- అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,( నిజం న్యూస్)రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝార?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వివిఐపి, వీఐపీ నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే



విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝార?ండ్ ఐజి ఎస్.కే సిహ్నా చేస్తులమీదుగా అందుకున్నారు ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్



రిజర్వు డి.ఎస్.పి శ్రీనివాస్ విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినదలు తెలియజేశారు.

# నివాళులర్పించిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 18 నిజం చెబుతాం గూడూర్ ఎస్సీ కాలనీ కి చెందిన అతి బీద కుటుంబ వాసి మైదం.ఎల్లయ్య భార్య సూరమ్మ అనారోగ్యంతో మరణించగా అక్కడి కి వెళ్ళి పార్థివ దేహానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ దహన సంస్కారానికి తక్షణ సాహయంగా ఆర్థిక సహాయం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్.రమేష్ నాయక్ వారితోపాటు మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల.ప్రవీణ్,మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల.మల్లేష్ బండారి.యుగంధర్,గౌడుగు.మునిష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తనూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...

**- జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆహార్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల నాయకుడు టీయూచిత్తనూరి శ్రీనివాస్ జన్మదినడబ్ల్యూజే (ఐ జేయు) మానుకోట జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 18 నిజం చెబుతాం గూడూరు మండల టియుడబ్ల్యూజే (ఐ జేయు) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకోలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్రం యాకాంబ్రం జిల్లా ఉపాధ్యక్షులు కోరే పాపయ్య మానుకోట ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి భానోతు లక్ష్మణ్ నాయక్ మండల కోశాధికారి కుందూరు కరుణాకర్ రెడ్డి నవనీత్ అజయ్ కుమార్ భీమాని యాదగిరి కన్న వెంకన్న శ్రీధర్ సంతోష్ అంబటి ప్రసాద్ యాకూబ్ పాషా గూడూరు మండల విలేకరులు పాల్గొన్నారు



# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి



తొర్రూరు ఫిబ్రవరి 18 (నిజం చెప్పుతాం) విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు తెలిపారు.ఈనెల 3 నుంచి 9 వరకు ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ లో ఎస్ ఎన్ కళాశాలలో జరిగిన జాతీయ సమగ్రత శిబిరం-2025 లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కడారి శ్రీకాంత్ హాజరయ్యాడు.దేశ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించడంతో పాటు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, పరస్పర సహకారం, మత సామరస్య భావం, క్రమశిక్షణ, సమగ్రత తదితర అంశాలపై శిబిరంలో అవగాహన కల్పించారు. సందర్భంగా విద్యార్థి శ్రీకాంత్ ను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. జాతీయ ఐక్యత, సాహసం, యువ నాయకత్వం వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు జాతీయ సమగ్రత శిబిరాలు దోహదం చేస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, సునీల్, శాంతి కుమార్, వాల్యా లూనావత్, నగేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు నిర్మించుకునే అందరికీ ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి...

**- వెల్ఫేర్ బోర్డు సమస్యలను తక్షణం పరిష్కరించాలి.**

**- సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,( నిజం న్యూస్)ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, వెల్ఫేర్ బోర్డులో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ అధికారి ధారావత్ హాల్యా నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటన చేసిందని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత 6 నెలల నుండి నిలిపివేశారని దానితో పేర్లు నమోదు చేసుకోవడానికి, రెన్యువల్, క్లెయిమ్ కోసం కార్మికులు ఇబ్బంది పడుతున్నారని కావున వెంటనే బోర్డు ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. వెల్ఫేర్ బోర్డు సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల నాయకులతో సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, పెళ్లికానుకలను లక్ష రూపాయలకు పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిలను అందజేయాలని కోరారు. అలాగే భవ న నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల కార్మిక శాఖ అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాబోయే



కాలంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరరావు, బానోత్ శంకర్, గుణగంట్ల రాము, ఐలయ్య, శ్రీశైలం, భూక్యా రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

**- జిల్లా ప్రధాన కార్యదర్శి గా మూల సుమన్ గౌడ్**




జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం ఫిబ్రవరి 18: సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూపాలపల్లి మండలం, గొర్లవేడు గ్రామానికి చెందిన మూల సుమన్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహా చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు

**- షీ టీంలున్నాయి జాగ్రత్త...షీ టీం ఆర్.ఎస్.ఐ, సునంద.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,( నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్. ఆదేశానూసరంగా జిల్లా పరిషత్ హై స్కూల్ బయ్యారం,లో మంగళవారంఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు షీ టీం ఆర్.ఎస్.ఐ సునంద, బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. తిరుపతి, సంయుక్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా,మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్స్ గురించి వివరిస్తూ:-విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని.అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను గాని లేదా షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలనివివరించినారుఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టిబి సేఫ్ ఆప్ (ట్రావెల్ షేప్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని ,సోషల్ మీడియాను వాడుతున్న






వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలనితెలియపర్చనైనది.షీ టీం ను సంప్రదించడానికి క్యూ, ఆర్ కోడ్.విధానాన్నిఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణ, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని, తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువుపోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని. షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో జిల్లా పరిషత్ బాలుర బాలికల హై స్కూల్ ఎంఈఓ , హెడ్ మాస్టర్ దేవేందర్ సార్, సీనియర్ అధ్యాపకులు ధనుంజయ సార్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయురాలు లావణ్య మేడం అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి సౌభాగ్య, రమేష్ ,భరోసా నుండి జయశ్రీ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి



**- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 18(నిజం న్యూస్ )నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారు పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.. పులి సరోత్తం రెడ్డి గారు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీ వో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి గారు ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మరియు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్..

తొర్రూరు ఫిబ్రవరి 18 (నిజం చెప్పుతాం) సాంప్రదాయ నృత్య ప్రదర్శనల్లో తొర్రూరు కు చెందిన మువ్వా డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు.రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, పాండవ కృష్ణ నృత్యాలయ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతి లో తాండవ కృష్ణ 15 వసంతాల నాట్య ఉత్సవం పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు.కళాభిమానుల నడుమ ప్రదర్శించిన కూచిపూడి, సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థుల ప్రత్యేకంగా అభినందించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భుక్యా మురళి నాయక్ , రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ లు విద్యార్థులను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమా మురళి నాయక్, దర్శకులు గట్టు నవీన్, మల్లిక్, నిర్మాత గణపతి రెడ్డి, కళాకారులు సాదుల మనోజ్, వెంకీ, జీవన్, కాదు ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఎంఎల్సీ ఎన్నికల ప్రచారం..

**- మథర్స్ ల్యాండ్ స్కూల్లో టీచర్లతో మాట్లాడిన ఈటల రాజేందర్ .**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 18( నిజం న్యూస్ )నర్సంపేటలో ఎంఎల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా మథర్స్ ల్యాండ్ స్కూల్లో టీచర్ల తో ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంపెనీలలో ఉద్యోగాలు మన వాళ్లకి రావడం లేదు. లిఫ్ట్ బాయ్స్, అటెండర్ వరకే పరిమితం అవుతున్నారు. ఇప్పటికే చాలా వేచిచూసాం ఇక ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మరింత గట్టిగా కొట్లాడుతాం. రాష్ట్ర బడ్జెట్ జిల్లాల వారీగా ఎలా ఉండదో.. దేశ బడ్జెట్ కూడా రాష్ట్రాల వారీగా ఉండదు. కొత్త పార్టీ మాట్లాడితే అర్థం ఉంటుంది, కానీ కాంగ్రెస్ పార్టీకి ఆ అవగాహన కూడా లేదా ? గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, స్మశాన వాటిక., పారుతున్న మురుగు కాలువలు, పెరుగుతున్న చెట్లు, వెలుగుతున్న లైట్లు, తడి చెత్త పొడి చెత్త షెడ్లకు 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులే అని తెలియదా? రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నిధులు ఇచ్చింది కేంద్రం. రామగుండం ఎరువుల కర్మాగారం,కాచిగూడ కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీ ఇచ్చింది కేంద్రం. ఇదా వివక్ష.. మాట్లాడడానికి అర్థం ఉండాలి. కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్రం వాటా ఇవ్వడం లేదు. అది వివక్ష అంటే. ముందు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను



రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. భారత బడ్జెట్ లో లక్షా యాభై వేల కోట్లు పరిశ్రమల కోసం రాష్ట్రాలకు ఇవ్వడానికి మొదటి సారి పెట్టారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.గ్రీన్ ఫీల్డ్ హైవేల కోసం నష్టపరిహారం పెంచాలని పార్లమెంట్ లో మాట్లాడిన వాన్ని నేను అని వారు మాట్లాడారు రేటు నిర్ణయించేది రాష్ట్ర ప్రభుత్వం. ఎక్కువ రేటు నిర్ణయించి రిపోర్ట్



పంపండి. అధికారంలో ఉన్న నేను అడుగుతున్న మీకు అడగడానికి ఏంటి ?అసలు ఈ రాష్ట్రంలో పరిపాలన ఉందా ? లేదా ? రేవంత్ ఆయన బృందం పని చేస్తే అభివృద్ధి జరుగుతుందా ? మంత్రులందరూ ఐక్యంగా పని చేస్తే అవుతుంది. సందర్భం వచ్చినప్పుడు అన్నీ విషయాలు మాట్లాడతాము. పనిచేస్తున్న మమ్మల్ని పట్టుకొని దద్దమ్మలు అంటున్నారు.. ఎవరు దద్దమ్మలో త్వరలో తెలుస్తుంది అని వారు మాట్లాడారు

## టిపిసిసి ఓబిసి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డా. పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఫిబ్రవరి 17 ( నిజం చెపుతాం)గాంధీభవన్ లో సోమవారం రోజు టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ కి విచ్చేసిన జాతీయ ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు కెప్టెన్ శ్రీ అజయ్ సింగ్ యాదవ్ గారిని ముందుగా సన్మానించి సమావేశంలో వారితో పాటు పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు అంజన్ కుమార్ యాదవ్ మాజీ పార్లమెంట్ సభ్యులు, ఇరావతి అనిల్, నూతిన్ శ్రీకాంత్ గౌడ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, సునీతారావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల నేత కెసిఆర్

### - బిఆర్ఎస్. పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్

### - ఘనంగా కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( నిజం న్యూస్)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు 71 వ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో సింగారం కూడలి దగ్గర ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తదనంతరం కేక్ కట్ చేసి తినిపించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కెసిఆర్ అధికారంలోకి రావాలని అప్పుడే బడుగు, బలహీన వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రైతులు, బడుగు బలహీన వర్గాల వారు ఎంతో సంతోషంగా ఉన్నారనీ, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్యారెంటీల అమలులో విఫలమై పాలనలో రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బంది కలిగిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ కెసిఆర్ గారి ప్రభుత్వమే రావడానికి నిరంతరం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, సుతారి రామ్ రెడ్డి, కోటకొండ రాములు, పల్లా వెంకటరములు, బోయ లక్ష్మణ్, మల్కేడ్ అనిల్ కుమార్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

## హెలి ప్యాడ్ స్థలంను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

### - ఈనెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( .నిజం న్యూస్)ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాకు వస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శిక్షా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం హెలిపాడ్ కొరకు స్థలాన్ని ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పరిశీలించారు. ఫోటో ఎగ్జిబిషన్, స్టేజి తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈనెల 21న ముఖ్యమంత్రి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వాటిలో మెడికల్ కళాశాల టీచింగ్ హాస్పిటల్, 100 పడకల ఆసుపత్రి నర్సింగ్ కళాశాల, రెండు పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణాలు, మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్, మహిళా సమాఖ్య భవనాలు శంకుస్థాపనలు, ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం,ట్రైనింగ్ కలెక్టర్ గరీమానరుల, అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హూల్ హక్, ఆర్. డి. ఓ. రాంచందర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాంకిషన్, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖరకు జన్మదిన శుభాకాంక్షలు



జనగామ జిల్లా లింగాల గణపురం ఫిబ్రవరి 18(నిజాం చెపుతా%శీ): %బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా సిరిపురం గ్రామంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా ప్రకాష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిపురం గ్రామ బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ,నుండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర రావు పాలనలోనే రైతులు ,ప్రజలు, శ్రామికులు, కర్షకులు సంతోషంగా ఉన్నారని మరియు ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని అనడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# భూ తగాదాలకు సంబంధించిన కేసులు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (నిజం న్యూస్)జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్ఐలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని,ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# చిల్కానగర్ మైనారిటీ కబ్రిస్తాన్ లో మౌలిక సదుపాయాలకు అన్ని చర్యలు చేపడతాం : కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 18 (నిజం చెబుతాం )చిల్కానగర్ మైనారిటీ సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ లో నీ మైనారిటీ కబ్రిస్తాన్ లో పెద్ద పెద్ద బండ రాళ్లు (బోల్డర్స్) తొలగించు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నీ మైనారిటీ ఖబరస్థాన్ లో కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ మరియు వారి కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు చనిపోయిన వారికి పూడ్చి పెట్ స్థలంలో పెద్ద పెద్ద బండరాళ్ల ఉండడం వల్ల ఇబ్బంది కలుగుతుందని విషయానికై బండరాళ్లు తొలగించు పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారంగా మైనారిటీ సోదరులకు కబురస్థాన్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానన్న హామీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు.కాంట్రాక్టర్ మల్లేష్ ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాడని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పని చేయిస్తున్నాడని అభినందించారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, సంతోష్ నాయక్, శ్యామ్, మైనారిటీ కబ్రాస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్ , వారి కమిటీ సభ్యులు ఎండీ షఫీ, ఎండీ హనీఫ్ ,ఎండీ మహమూద్, ఎండీ మహమ్మద్, చోటే , బాబా, కాసిం,మొదలగు వారు పాల్గొన్నారు

# నారాయణపేటబిజెపి అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన కొండయ్య



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( నిజం న్యూస్) నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్ష పదవి కోసం మక్తల్ పట్టణానికి చెందిన బి. కొండయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి కి మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పేట బిజెపి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన కొండయ్య బిజెపిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మక్తల్ ఎంపీపీగా పనిచేశారుబాల్యం నుండి స్వయంసేవకుగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు 1986 నుండి 1995 వరకు పత్రిక విలేకరిగా పనిచేశారు.1995లో మక్తల్ ఎంపీటీసీ నాలుగవ స్థానం నుండి పోటీ చేసి గెలుపొందారు. మరొకసారి మక్తల్ ఒకటి స్థానం నుండి ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొంది మక్తల్ ఎంపిపి పీఠం కైవాసం చేసుకుని ఎంపీపీ గా పని చేశారు.జెడ్పిటిసి మెంబర్, గా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. మక్తల్ నియోజకవర్గం లో పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషిచేసి మొదటిసారి మక్తల్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకోవడంలో సఫలీకృతమై అధిష్టానం మెప్పు పొందారు. మక్తల్ నియోజకవర్గం లో 18 ఎంపీటీసీ స్థానాలు 25 మంది సర్పంచులు 15 మంది సింగల్ విండో డైరెక్టర్లు అనేక మంది ఉపసర్పంచ్లు గెలవడం కోసం నిరంతరం శ్రమించిన కొండయ్యా కు పార్టీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కొండయ్య విలేకరులకు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి కొండయ్య ప్రస్తుతం కొనసాగుతున్నారు. వెనుకబడిన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకుకార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న తమ నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. కొండయ్యా సేవలను బిజెపి అధిష్టానం గుర్తించి నారాయణపేట జిల్లా అధ్యక్షులు పదవి కి అన్ని అర్హతలు ఉన్నా తమ నాయకుడిని ఎన్నుకుంటే నారాయణపేట జిల్లాలో పార్టీకి వన్నె తీసుకువస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

### -ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 18 నిజం చెప్పుతాంఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం తిమ్మనపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి మిడ్జిల్ ఊరుకొండ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి %వీజీ=% హాజరై వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో మహబూబ్ నాగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి ఊరుకొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ సుదర్శన్ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు శివుడు బ్రహ్మాచారి సందీప్ కుమార్ మల్లేష్ కొమ్ము శ్రీను హరీష్ ప్రదీప్ ముత్యాలు మరియు గ్రామ పెద్దలు రాములు రమేష్ తిరుపతయ్య సుదర్శన్ మధుసూదన్ యువకులు శ్రీశైలం శ్రీకాంత్ రవి లింగం శ్రీకాంత్ శేఖర్ కృష్ణయ్య ఆంజనేయులు తేజ సాయి శేఖర్ ఉమ్మడి మండలం వివిధ గ్రామాల క్రీడాకారులు తిమ్మనపల్లి గ్రామ యువకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ



పెన్ పహాడ్ ఫిబ్రవరి 18 నిజం చెపుతాం న్యూస్: మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మంగళవారం ఎంపిక చేయడం జరిగినదని శ్రీ త్రికుంటేశ్వర దేవాలయ నూతన గా ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎంపికైన పోగుల జానయ్య గౌడ్ తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన కోరినారు. శ్రీ త్రికుంటేశ్వర మహాశివరాత్రి ఉత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు పెద్దలకు ఆయన అభినందనలు తెలిపినారు.గౌరవ అధ్యక్షులుకొండ జానకిరాములు గౌడ్ ,సంకరమద్ది శ్రవణ్ కుమార్ రెడ్డి ,సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,సంకరమద్ది సుదీర్ రెడ్డి ,ఏపూరి నగేష్ (సి ఆర్ పి ఎఫ్ రిటైర్డ్ ),ఉపాధ్యక్షులుఒగ్గు దేవయ్య ,మచ్చ బక్కయ్య,సంకరమద్ది జగ్గారెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య ,కార్యదర్శి ఎదుళ్ల రాంరెడ్డి ,రాయి రమేష్(రిటైర్డ్ ఆర్మీ),కందుకూరి నరేష్ ,కోశాధికారి సంకరమద్ది దామోదర్ రెడ్డి ,సహాయ కార్యదర్శులు ,నారాయణ వెంకట్రెడ్డి ,మీసాలఇంద్రయ్య ,అనంతుల శ్రవణ్ గౌడ్, ఉత్సవ కమిటీ లో ఎంపికైనారు..

## నూతన ఎస్సై కృష్ణదేవ శుభాకాంక్షలు తెలిపిన మండల రిపోర్టర్స్




ఊర్కొండ న్యూస్ 18 నిజం చెపుతాం నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండ నూతన ఎస్సైగా కృష్ణదేవ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన ఉరుకొండ మండల రిపోర్టర్ . ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘాలు జరిగిన వెంబడి పోలీస్టేషన్ తెలియచేయాలని రిపోర్టర్లను కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలిపారు

## మాజీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పిల్లి నాగరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 18 ( నిజం చెబుతాం )తెలంగాణ ప్రధాత తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావును ఆయన జన్మదిన సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజ్ అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పని చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని అన్నారు

# జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్ యాదవ్




నేరేడుచర్ల:ఫిబ్రవరి 18 నిజం చెపుతాం న్యూస్:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీ బచపన్ స్కూల్ వార్షికోత్సవం...



గండిపేట్, ఫిబ్రవరి 18 (నిజం చెపుతాం): అత్తాపూర్ ఢిల్లీ బచపన్ స్కూల్ ఈరోజు రవీంద్రభారతి లో వార్షిక దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ బచపన్ స్కూల్ యజమాని జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగినా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సైఫాబాద్ ఎసిపి సంజయ్ కుమార్, డాక్టర్ మణి మాధురి, జర్నలిస్టు రాజేష్ శర్మ, జర్నలిస్ట్ బాలసుబ్రమణ్యం, అడ్వకేట్ సత్యజిత్ జాజు, డాక్టర్ సంగమేష్, దీప ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెస్ట్ స్టూడెంట్, బెస్ట్ పేరెంట్ అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అంద చేశారు. విద్యార్థులు వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు చేసి అందరిని అబ్బురపరిచారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి మెరిసిపోయారు.

# విద్యార్థులకు పరీక్షల పైన అవగాహన సదస్సు



ఫిబ్రవరి 19 నిజం చెపుతాం న్యూస్ వైరావైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం స్థానిక మండల కేంద్రము సాయి ఎక్సలెంట్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల భయాన్ని పోగొట్టి పరీక్షల్లో మంచి మార్క్స్ సంపాదించే విధంగా వ్యక్తిత్వ వికాస శిక్షకులు సురేంద్ర మోటివేట్ చేయడం జరిగింది ఇష్టపడి చదివితేనే మంచి మార్క్స్ వస్తాయని, పరీక్షల టైంలో పొద్దున్నే లేచి మెడిటేషన్ చెసి ఏకాగ్రత తో చదివితే సబ్జెక్టు గుర్తుంటుంది అని,సమయ పాలన, తీవ్రమైన కోరిక,అత్మ ధైర్యం, ఒత్తిడిని అధికమించే మార్గాలు వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగిందీ ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన సివి రామన్ జూనియర్ కాలేజ్ యాజమాన్యం వారికి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి విద్యార్థి కష్టపడి మంచి మార్కులు సంపాదించేందుకు ఈ శిక్షణ చాలా అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హుస్సేన్, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి..పోలీస్ శాఖ చిరు సహాయం..




చర్ల ఫిబ్రవరి 18( నిజం న్యూస్) సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సోకిన లింగాపురం గ్రామానికి చెందిన చిన్నారి బిల్లా నివేదిక(8) పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిన్నారి తల్లిదండ్రుల కు.బిల్లా ఆదిత్య. సంధ్యలకు మంగళవారం చిరు సహాయంగా సీఐ రాజు వర్మ.రూ 10.000 నగదును వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు సహాయ అందజేసిన పోలీస్ శాఖను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిలుకూరు కాలువ ఒడ్డు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు







కోదాడ రూరల్ న్యూస్ చిలుకూరు, ఫిబ్రవరి 18 ( నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలో కొన్ని శతాబ్దాలుగా కొలువైయున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారికి మాఘమాసం, 18 వ తేదీ, 3 వ,మంగళవారం, షష్టి తిథి, స్వాతి నక్షత్రం, సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శుభాలు కలగాలని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీరామ నామం పలుకుతూ స్వామి వారి దివ్య ఆశీస్సులు కోరుకుంటూ, ఉదయం స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు, నిర్వహించారు .మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొడారు రోషయ్య , దంపతులు, వారి కుమారులు కుటుంబ సభ్యులు అన్నదానం కొరకు సహకారం అందించి ఏర్పాటు చేశారు. ఆలయం ప్రధాన అర్చకులు చిన్న పట్నం రజనీకాంత్ ఆచార్య వారికి స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేసారు. ఆలయం ఛైర్మన్ కొడారు. వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి, వీరభద్రం, శ్రీనివాసరావు, లక్ష్మీ, రోజా భవాని, మంగమ్మ, సుజాత, పద్మ, గ్రామ ప్రజలు, పెద్దలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనార్టీ నాయకులు

## - మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ తెలంగాణ

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్పేట్ మంగళవారం ఫిబ్రవరి 18 ( నిజం చెపుతా%శీ% న్యూస్ ) కొండాపూర్ డివిజన్ న్యూ ఆఫీస్ పెట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రంజాన్ నెల ప్రారంభం 02-03-25 నుండి 31-03-25 వరకు ప్రభుత్వ ఉద్యోగులు టీచర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, బోర్డ్స్ కార్పొరేషన్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ కు సాయంత్రం నాలుగు గంటలకే ఇంటికి వెళ్లవలసిందిగా ఆర్డర్స్ ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లిమ్స్, సోదరీమణులు సోదరులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ముస్లిమ్స్ ఎంతో నియమ నిష్టలతో పవిత్రంగా ఉండే ఉపవాసాలు భక్తిశ్రద్ధలతో నమాజ్ చదవడం కురాన్ పారాయణం రంజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు ఈ అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు, రంజాన్ మాసంలో రాత్రి ఇషా నమాజ్ తర్వాత అదనంగా 20 రకాతుల తరావి నమాజ్ చదువుతారు మొదటి 10 రోజులు దీక్షలు పాటిస్తే అల్లాహ్ కరుణా వర్షాన్ని కురిపిస్తారు11 నుంచి 20 రోజులు దీక్షలు పాటిస్తే పాపాలను హరిస్తారు,21 వ రోజు నుంచి చివరి రోజు వరకు ఒక ప్రత్యేకత ఉంది “దీన్ని ఎతేకాఫ్ “ అంటారు ఇది ఒక రకమైన తపోనిష్ట దీనిని పాటించాలి అనుకునేవాళ్లు మస్జిద్ లోనే ఒకపక్క తెర కట్టుకొని అక్కడే దైవ ధ్యానం ప్రార్థనలు ఖురాన్ పారాయణం చేస్తారు, ఏతేకాఫ్ లో ఉన్నవాళ్లు బలమైన కారణం ఉంటే తప్ప మస్జిద్ వదిలి బయటకు వెళ్ళకూడదు, రంజాన్ నెల మొత్తం ముస్లింలు ముఖ్యంగా రోజా, సహరి,ఇఫ్తార్, తరావి, ఎత్తే కాఫ్ “షబే ఏ కథర్ “ లైలాతుల్ ఖాదర్ 1000 రాత్రులకంటే ఉత్తమమైన రాత్రి అని అర్థం, ఉపవాసం తో పాటు దైవారాధన, దానధర్మాలు చేస్తారు, ఈ నెల రోజులపాటు జీవనశైలిని పూర్తిగా మార్చుకుంటారు 30 రోజుల ఉపవాస దీక్ష తర్వాత రంజాన్ పండుగ జరుపుకుంటారు ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ,సానుభూతి, ప్రేమను పెంచుతుంది ఉపవాసం చేసేటప్పుడు అబద్ధం చెప్పకూడదు అన్యాయం చేయకూడదు అన్నారు దివ్య ఖురాన్ లో అల్లా ఇలా పేర్కొన్నారు




ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని బాధించడం ఇస్లాం ఉద్దేశం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్, మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ నవాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద బాధితున్ని పరామర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్

బోనకల్, ఫిబ్రవరి 18, నిజం చెపుతా%శీ% :- ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రాలు బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు కు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, మల్కాగిరి లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.... కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పలు ఇబ్బందులతో బాధపడుతున్న మరి కొంతమంది రోగులను ఈటెల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,ఛావా కిరణ్ చంద్రశేఖర్



మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సౌర విద్యుత్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## - వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు

బోనకల్ , ఫిబ్రవరి 18. నిజం చెపుతాం:మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ ను, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్, వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు, కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు, వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు, విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహర్ లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా. రవి కిరణ్ అక్కిసెట్టి వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, ఎర్రగాన్ నాగేశ్వరరావు, మరిది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్లోని జెడ్పిహెచ్ఎస్ .ని సందర్శించి, ప్రత్యేక అధికారులు

బోనకల్ ,ఫిబ్రవరి 18 .నిజం చెపుతాం: బోనకల్ మండలంలో గల జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలను గురువారం మధ్యాహ్నం మండల అధికారులు తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిరిదావర్ గుగులోతు లక్ష్మణ్, పాఠశాలలో గల వంటగది , మధ్యాహ్న భోజనానీ, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలని వారు సూచించారు, విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని వారు ఆకాంక్షించారు,వంట మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయడం గురించి పాఠశాల విద్యార్థులతో సంభాషించారు. బోనకల్ మండల ప్రత్యేక అధికారి దామల పుల్లయ్య , డిప్యూటీ లేబర్ ఆఫీసర్ ఖమ్మం, తహశీల్దార్ పున్నం చందర్ .గిర్దావర్-%×% గూగుల్ లక్ష్మణ్ పాఠశాల పిల్లలతో కలిసి భోజనం చేసారు.

